


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి




శుక్రవారం 15 ఆగస్టు 2025 7 పేజీలు


### భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం

# వాటిల్లకుండా ముందస్తు చర్యలు

### - మంత్రులు పొంగులేటి, తుమ్మల సీ.ఎస్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్‌లు, పోలీస్ కమిషనర్‌లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం (మిగతా 2లో)




### వరి ఉత్పత్తిలో మొదటి స్థానంలో

# బాన్సువాడ నియోజకవర్గం

### - ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి


**సూర్య బాన్సువాడ రూరల్**

వరి ఉత్పత్తిలో బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణలో మొదటి స్థానంలోఉందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని బుడ్మి గ్రామంలో గురువారం రూ. 26 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాకోర, జలాల్‌పూర్ ప్రాంతాలకు నిజాంసాగర్ కాలువల ద్వారా నీటిని అందించేందుకు రూ. 300 కోట్లు ఖర్చు చేసి సిద్ధాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. బుడ్మి గ్రామంలోని హరిజనవాడలో సిసి రోడ్ నిర్మాణానికి రూ. 20 లక్షలు (మిగతా 2లో)











### కామారెడ్డి హైవేలో

# రన్నింగ్ లారీ దోపిడి కేసు ఛేదన

### - మధ్యప్రదేశ్ ముఠా సభ్యులు ముగ్గురు అరెస్ట్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

గత నెల 11న ఉదయం కామారెడ్డి జిల్లా లోని దేవునిపల్లి పోలీసు స్టేషన్ పరిదిలోని, జాతీయ రహదారి రోడ్డుపైన కొందరు వ్యక్తులు బైక్‌పై వచ్చి, నిజామాబాదు వైపు వెళ్తున్న రన్నింగ్ లారీ కంటైనర్ లోకి చొరబడి ఫోన్‌లు, హెడ్‌సెట్‌లు దొంగిలించిన విషయమై దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఏఎస్పీ చైతన్య రెడ్డి కేసులను ఛేధించడానికి రెండు స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసినట్లు తెలిపారు. ఆ దొంగతనం చేసిన అంతరాష్ట్ర ముఠాలో గల ఐదుగురిలో ముగ్గురిని పట్టుకోవడం జరిగిందని వివరించారు. వారిని విచారించగ హైవే రోడ్డుపైన (మిగతా 2లో)




### మహనీయుల స్ఫూర్తి భావితరాలకు

# ఎంతో అవసరం...

### - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

### - అర్గుల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టడం ఎంతో సంతోషం ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కృషిని కొనియాడారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల (మిగతా 2లో)






# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్ట వలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 23మి. మీ వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు.జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని శ్రీరాంసాగర్ రిజార్వాయర్ కు కూడా తక్కువగానే ఇన్ ఫ్లో వస్తోందని, 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో గురువారం నాటికి 45 టీ.ఎం.సీల వరకు నీరు నిలువ ఉందని,అన్నారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది 100 మంది అందుబాటులో ఉన్నారని అన్నారు. వీరితో పాటు శిక్షణ పొందిన మరో 20 మందితో కూడిన పోలీస్, ఫైర్ సిబ్బంది ఉన్నారని, ఒక బృందాన్ని మెదక్ జిల్లాలో సహాయక చర్యల కోసం పంపించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తి భావితరాలకు ఎంతో అవసరం...

(మొదటి పేజీ తరువాయి)

భావితరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అర్గుల్ గ్రామంలో ఎంతోమంది మేధావులు ఉన్నారని, ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో ముందుందని అన్నారు. రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన రజక సంఘం వారికి అభినందనలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇస్తుందని, కేంద్రం మాత్రం బీసీల పట్ల వ్యతిరేకంగా ఉందని అన్నారు. బీసీల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగిందని గుర్తు చేశారు, అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు బిల్లు ఆమోదించామని, గవర్నర్ ఆమోదించిన తర్వాత కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. బిజెపి పార్టీ వారిని ప్రజలు నమ్మకూడదని, బిజెపి వాళ్లు ఎలక్షన్ల ముందు రాముడు పేరు చెప్పి ప్రచారం చేస్తూ ఓట్లు అడుగుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ , సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ కాంగ్రెస్ పార్టీ ఇటువంటి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందో తెలుసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను రాజు చేశారని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, బోనస్, పంట రుణమాఫీ వంటి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ వేయడం జరిగిందని, నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అర్గుల్ గ్రామంలో ఎస్సీ వాడకు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. ప్రాథమిక సహకార సంఘం గోదాం నిర్మాణం కోసం 20 లక్షల నిధులు తో శంకుస్థాపన చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు అర్గుల్ గ్రామానికి 1,06,75,000 నిధులను కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మ, సభ అధ్యక్షులు నిమ్మ గిరి విద్యా సాగర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఐ సి బి ఎం ఎస్ చైర్మన్ సాయ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గుపన్ పల్లి శంకర్, గ్రామ కమిటీ సభ్యుడు రజక సుదర్శన్, రజక సంఘ సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య బిబిపేట్**



మండలంలోని తుజాల్ పూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను మరియు రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో గల వసతులు మరియు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు.రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.. భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను మరియు వాగుల ప్రవాహం తో రాకపోకల కు అంతరాయం కలిగే ప్రాంతాల్లో ఏ.ఎన్. సి.ల యొక్క ఇ.డి.డి. లను తెలుసుకుని ప్రసూతికి సిద్దంగా గల గర్భిణీలను డెలివరీ కోసం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు. కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభుకిరణ్ మరియు వైద్యాధికారి డాక్టర్ శిరీష ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాజ్వే బ్రిడ్జిలపై నుండి ప్రయాణం చేయకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల ప్రభావం ఉన్నందున అప్రమత్తంగా ఉండి లో లెవెల్ కాజ్వేలు బ్రిడ్జిల వద్ద నీరు పైనుండి ప్రవహించే సమయంలో ప్రజలు మరియు వాహనాలు ఆయా కాజ్వేలు బ్రిడ్జిలపై నుండి ప్రయాణం చేయకుండా కట్టు దిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలంలోని జంగమ్మర్రి గ్రామం సమీపంలో పాల్వంచమర్రి %-% భిక్నూర్ రహదారిపై ఉన్న లో లెవల్ కాజ్‌వేను భారీ వర్షాల కారణంగా పెరిగిన నీటి మట్టం దృష్ట్యా జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నీటి ప్రవాహాన్ని పరిశీలించి పోలీసులు, ఆర్అండ్‌బీ, సాగునీటి శాఖ అధికారులు, ఎంపీడీవో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. “ఈ లో లెవల్ కాజ్‌వేపై నీరు ముంచెత్తే పరిస్థితి ఏర్పడితే, వాహన రాకపోకలను తక్షణమే మళ్లించాల్సి ఉంటుంది” అని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. రానున్న మూడు రోజులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ మోహన్, ఎంపీడీవో, ఎస్సై, ఆర్ అండ్ బి ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

## వరి ఉత్పత్తిలో మొదటి స్థానంలో బాన్సువాడ నియోజకవర్గం

(మొదటి పేజీ తరువాయి)

మంజూరయ్యాయన్నారు.వ్యవసాయ గోదాంలు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, పంట ఉత్పత్తులనునిల్వచేసుకోవడానికి రైతులకు అవకాశం కలిగిందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుఅన్నదాతలకు అండగా నిలుస్తాయని, రైతాంగం సంతోషంగా ఉన్నప్పుడేదేశంసుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార వ్యవస్థఎంతగానోదోహదపడుతుందన్నారు.గతంలో గోదాముల కొరత వల్ల పంటలకు నష్టం వాటిల్లిన సందర్భాలున్నాయని, గోదాంల నిర్మాణాలవల్లసమస్య లు తగ్గి రైతుల ఆదాయం పెరగడానికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుడిమి సహకార సంఘం అధ్యక్షుడు గంగుల గంగారం, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాందేవ్, గోపాల్ రెడ్డి, ఎజాజ్, పిట్ల శ్రీధర్,అంజిరెడ్డి,గురువినయ్, సుధాకర్ గౌడ్, ఖమ్రు,గోపాలకృష్ణ, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆయన కుమారుడు హరీష్ షిండే తో కలిసి జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రం నుండి కార్లతో ర్యాలీగా బయలుదేరి పిట్లం మీదుగా నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణ పల్లి గేటు వద్ద గల అంజనాద్రి ఆలయానికి చేరుకున్నారు.దారి పొడవునా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అంజనాద్రి ఆలయం వద్ద ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు, నిజాం సాగర్ మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, ఆలయ ధర్మకర్త కిషోర్ కుమార్ లతోపాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుట్టినరోజు సందర్భంగా అంజనాద్రి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేశారు మాజీ జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, ఆలయ ధర్మకర్త కిషోర్ కుమార్, లు ఆయనకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,సొసైటీల చైర్మన్లు వాజిద్ అలీ,నర్సింహా రెడ్డి, కళ్యాణి విఠల్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంగారెడ్డి, అనిల్ కుమార్, విట్టల్ సత్యనారాయణ మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, రమేష్ గౌడ్, దఫేధార్ విజయ్, పోత గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సాయిలు, రాజేశ్వర్ గౌడ్, నరేష్, గొల్ల రాజు, లింగాగౌడ్, వెంకటేశం, గోరేమియా, మీరాన్, లక్ష్మణ్, పిట్లం మండల నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి, విజయ్, వాసరి రమేష్, ప్రతాప్ రెడ్డి, నర్సాగౌడ్, లతోపాటు నియోజకవర్గంలోని గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కామారెడ్డి హైవేలో రన్నింగ్ లారీ దోపిడి కేసు ఛేదన

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తున్న రన్నింగ్ లారీని పరిశీలించి ఆ లారీని వెనకాలే బైక్ పైన ఫాలో అయ్యి, బైక్ పై లారికి దెగ్గరగా వెళ్లి, కంటైనర్ లారీ సీల్ లను కట్టర్ల తో సీల్ కట్ చేసి, లారిలోకి చొరబడి లారిలోని విలువైన మొబైల్స్, హెడ్ సెట్స్ లను దొంగిలించారని వివరించారు. లారీ డ్రైవర్ లారీ ఆపగా, వెంటనే చాకుతో లారీ డ్రైవర్ ను బెదిరించారన్నారు. ఇదివరకు కూడా దొంగ తనం కేసుల్లో చాలా సార్లు జైళ్లకు వెళ్ళి వచ్చారని తెలిపారు. హైవే రోడ్డుపైన రన్నింగ్ లారీనలనే టార్గెట్ చేసి అందులోకి చొరబడి అందులో నుండి విలువైన వస్తువులను, మొబైల్ ఫోన్ లను దోచుకుంటున్నట్లుగా ముఠా సభ్యులు వారు చేసిన నేరాన్ని అంగీకరించారని తెలిపారు. ఆ ముఠా సభ్యుల మధ్యప్రదేశ్ రాష్ట్రం దివాస్ జిల్లాకు చెందిన ప్రదీప్ హుడా , విమల్ సిసోడియా, రితిక్ ఝూంజ, మాల్వియా దీపక్ కుమార్ ఏ దీపక్ , దేవి సింగ్ సిసోడియా , ఐదుగురిలోని ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్ లు, 1 బైక్ లు, దాడి చేయడానికి ఉపయోగించే ఒక చాకు, నేరం చేయునపుడు సీల్ కట్ చేసే చిన్న కట్టర్ ఒకటి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులను పట్టుకోవడానికి టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొని హైవే పై దారి దోపిడి కేసులని ఛేదించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ. రామన్, దేవునిపల్లి ఎస్సైరంజిత్ , మాచారెడ్డి ఎస్సై అనిల్, రవికిరణ్, రామస్వామి, అరుణ్, బందగీస సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత్ మరియు పి.ఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేయాలి

**సూర్య- బిక్కనూర్**



క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికుల నుండి మండల అధికారుల వరకు ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తాము చేసే పనిలో నిజాయితీగా వ్యవహరించా లని, ఎలాంటి రాజకీయ ఒత్తిడికి లొంగకుండా పనిచేసి ప్రజలలో గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తనకు నేరుగా చెప్పాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, మండలానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు పెండింగ్ లో ఉన్న సమస్యలను, పలు శాఖల కార్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆయా శాఖలలో తగిన సిబ్బంది లేక పని భారం ఎక్కువైతుందని ఉద్యోగులు వివరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, ఎస్సై ఆంజనేయులు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ దేవేందర్, మండల వైద్యాధికారి హేమీమా, విద్యుత్ శాఖ ఏఈ సంకీర్త్, ఇరిగేషన్ డిఈ ఆనందం, ఫారెస్ట్ సెక్షన్ అధికారిని ప్రమీల, బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కట్టుబడి ఉందని, లబ్ధిదారులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రఘురాం, గ్రామ సచివాలయం కార్యదర్శి అశోక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ వార్డ్ సభ్యుడు ఇమ్రాన్ అలీ, గ్రామ మాజీ ఉపాధ్యక్షులు మేకల నరసింహులు, మాజీ వార్డ్ సభ్యుడు సాయిబాబా, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు జమీల్, మైనారిటీ నాయకులు, బీసీ నాయకులు తొడంగల్ సిద్దరాములు, రహమత్, శివపల్లి గ్రామ అధ్యక్షులు ఆనంద్ రావు రాజిరెడ్డి, దొబ్బల దుర్గం ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు దొబ్బల భీమయ్య, కొలుపుల బాలరాజు, గ్యార బాలయ్య, బీసీ నాయకులు పుట్ట గణేష్, దొబ్బల సుగుణ, మోతే పోశవ్వ, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ మండప నిర్వాహకులకు సూచనలు

**సూర్య వేల్పూర్**



వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామాలలో యువకులు ఏర్పాటు చేసే గణేష్ మండపాల వద్ద తగు జాగ్రత్తలు సూచనలను పాటించాలని ఎస్సై సంజీవ్ తెలిపారు. గురువారం వేల్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో విగ్రహ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ వైర్లను సరిగ్గా చూసుకోవాలని ఎవరికి అందకుండా చూసుకోవాలని అన్నారు. మండపాల వద్ద రోజు ముగ్గురు చొప్పున నిద్రించవలెనని అలాగే కొత్త వ్యక్తులు సంచ రించినట్లయితే పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలని, మండపంలో దేవుని ముందు దీపాలను వెలిగించినా నంతరం వాటిని గమనిస్తూ ఉండాలని, ప్రతి రోజు మండపంలో సోదాల నిర్వహించాలని పేలుడు ప్రదార్థాలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అలాగే మండపంలో టపాసులు లాంటివి దగ్గర లేకుండా చూసుకోవాలని అన్నారు. ఇతరులకు అసౌకర్యం కలిగే విధంగా లౌడ్ స్పీకర్లను సమయం ప్రకారం నిర్వహించాలని తెలిపారు. మండపం నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా మండపాలు వేయరాదని అంబు లెన్సులకు దారి వెళ్ళే విధంగా ఉండాలని సూచించారు. పండగను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల మండప నిర్వాహకులు యువజన సంఘాలు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో తీరంగా ర్యాలీ..

**సూర్య- నవీపేట్ 02**




భారతీయ జనతా యువ మోర్చా మండల శాఖ అధ్యక్షులు బండారి రాజ శేఖర్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రభుత్వ బాలురు పాఠశాల నుంచి ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ. భారతీయ మువ్వ న్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా చేపట్టిందని, ప్రతి ఒక్కరు జాతీయతను చాటేందుకు ముందు కు రావాలని కోరారు. కులం, మతం, ప్రాంతాలకు అధికంగా భారతీయు లంతా ఒకటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడిపైన ఉందని గుర్తు చేశారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేసి మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, గంగోని లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ మైస రాద, పుట్ట శ్రీనివాస్ గౌడ్, గణేష్, రామకృష్ణ, రాము, భాను గౌడ్, కోరే గంగాధర్, వెంకట్, సందీప్, ప్రవీణ్ రాజ్, వీరేందర్, శ్రీనివాస్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీలో క్లీన్ అండ్ గ్రీన్

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డు టీచర్స్ కాలనీలోగురువారం క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ యువనాయకుడు మహమ్మద్ గౌస్‌ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోకాలనీలోని చెత్త పొదలు,అనవసరమైనమొక్కలనుతొలగించి పరిసరాలను పరిశుభ్రం గాఉంచే చర్యలుచేపట్టారు.ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ వానాకాలంలో. చెత్త పేరుకుపోతే దోమలు, తేళ్లు, పాములు పెరిగే అవకా శం ఉందనీ, వీటివల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నా రు. ప్రతిఒక్కరుతమ ఇళ్లపరిసరాలనుశుభ్రంగాఉంచుకోవాల న్నారు.పరిశుభ్రమైనవాతావరణంలోనేఆరోగ్యకరమైన జీవనంసాధ్యం అనివివరించారు. రాష్ట్రవ్యవసాయ సలహాదారులు, బాన్సు వాడఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచనల మేరకు కాలనీ అభివృద్ధి కోసం పలుసేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు సతీష్, అభినవ్ కుమార్, యూనుసు, హమీదే తదితరులు పాల్గొని స్వచ్ఛతలో భాగస్వాములయ్యారు. కాలనీలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకువచ్చిసహకరించడంతో కార్యక్రమం విజయవంతమైంది.

## ఆగష్టు 17న బ్యాడ్మింటన్ ఎంపికలు

**సూర్య మోపాల్**

బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి జట్ల ఎంపికకు ఈ నెల 17న ఉదయం 9.30 గంటలకు, మోపాల్ లోని ఫిటినెస్ క్లబ్ లో పోటీలు నిర్వహించ నున్నట్లు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కర్నాటి వాసు. కిరాణకుమార్ గురువారం ఒక ప్రకటలనో తెలిపారు. అండర్ -11, 13,15 బాల బాలికలకు విభాగల్లో ఎంపికలు ఉంటాయని, వివరాలకు 9848351255. నంబరును సంప్రదించాలని అన్నారు.

## స్వాతంత్ర దినోత్సవానికి సర్వం సిద్ధం

**సూర్య వేల్పూర్**

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నేడు ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కొరకై అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ప్రతి గ్రామ గ్రామాన ప్రభుత్వ కార్యాలయం ముందు జెండా ఎగర వేయడానికి ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్రీడా లను నిర్వహించి రేపు బహుమతు లను పంపిణీ చేయనున్నారు .ఇట్టి స్వతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకుంటారు.

## పీజీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన పరీక్షల నియంత్రణ అధికారి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో గురువారం ప్రారంభమైన పీజీ రెండవ నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సంపత్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష జరుగుతున్న గదులను పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష రాయడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. కాగా పరీక్షలకు 171 మందికి గాను 169 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సిద్ది రామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గురువారం ఈ మేరకు సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ తో పాటు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఉత్సవాలు ఈనెల 17వ తేదీ నుండి 18వ తేదీ వరకు కొనసాగుతాయని, 18వ తేదీ సోమవారం కన్యకా పరమేశ్వరి స్థిర కార్యక్రమం ఉంటుందని, ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చికోటి వెంకటేశం, కోడిపాక ఆంజనేయులు, శని శెట్టి రాజలింగం సభ్యులు ఉన్నారు

## శ్రీ శ్రీ శ్రీ పార్వతి పరమేశ్వర విగ్రహ ప్రతిష్ట

**సూర్య వేల్పూర్**



పచ్చల నడుకుడా గ్రామంలోని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతీ పరమేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం నిర్వహించారు. మొదటగా గణపతి పూజ, కర్మహ పుణ్యావచనం, మంత్రమూర్తి శిఖర ప్రాణ ప్రతిష్ట, దిగ్బలి, భూత బలి, పూర్ణాహుతి కార్యక్రమాల అనంతరం శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వర విగ్రహాలను ప్రతిష్టించారు. పురోహితులు శివ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. హారతి మంత్ర పుష్పము కార్యక్రమాలు నిర్వహించి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఘనంగా నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఆలయ కమిటీ గ్రామ ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార సదస్సును విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ కామారెడ్డి లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార సదస్సును విజయవంతం చేయాలని సిపిఎం కార్యవర్గ సభ్యుడు కొత్త నరసింహులు చెప్పారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సదస్సుకు అన్ని వర్గాల మేధావులు, కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూసాధన సభ్యులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో

**సూర్య కామారెడ్డి**

హర్ ఘర్ తిరంగా, తిరంగా యాత్ర అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇట్టి ర్యాలీ కొత్త బస్టాండ్ నుండి మున్సిపల్ ఆఫీస్, నిజాం సాగర్ చౌరస్తా, రైల్వే కమాన్, సుభాష్ రోడ్, గాంధీ గంజ్, పాంచ్ చౌరస్తా, వేణుగోపాల స్వామి రోడ్, పెద్ద బజార్, మీదుగా తిరిగి కొత్త బస్టాండ్ వద్దకు చేరుకొని ముగించనైనది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని హర్గర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో లో భాగంగా ప్రతి ఇంట్లో ప్రతి భారతీయునికి దేశభక్తి భావం మరియు జాతీయ



సమైక్యత పెంపొందించడం కోసం మరియు స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధుల, అమరవీరుల,త్యాగానికి ప్రతికగా దేశ సైనికులకు ధైర్యం నింపడం కోసం ఇట్టి ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు ప్రతి పౌరుడు తన ఇంటిపై బాధ్యతగా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్ కార్యక్రమ కన్వీనర్ పోతరాజు వెంక టేష్ పెరిక, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేం దర్ రెడ్డి, కామారెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు మోటూరు శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు నిట్టు రఘుపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు, ముదం రాజగోపాల్ జిల్లా అధికార ప్రతినిధి అవధూత నరేందర్, తాజా మాజీ కౌన్సిలర్లు ఆకుల భరత్,, కాసర్ల శ్రీనివాస్, హనుమాన్ల సురేష్, నాయకులు రజనీకాంత్ గోవర్ధన్ కాసాల రవీందర్ అన్నారపు మోహన్ రెడ్డి, గుణేందర్ ,సబ్బని ప్రవీణ్, రంజిత్, ఎంకే రామచంద్రం, రాజేందర్, ముదాం శ్రీకాంత్, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంజనీరింగ్ కళాశాలలో - 61మంది చేరిక

**సూర్య మోపాల్**



తెలంగాణ విశ్వావిద్యాలయానికి నూతనంగా మంజూరైనా ఇంజనీరింగ్ కళాశాలలో 61మంది విద్యార్థులు చేరారు. ఎప్ సెట్ మూడో విడిత కౌన్సిలింగ్ లో 81మందిని కేటాయించినప్పటికీ ఇప్పటి వరకు 61మంది రిపోర్ట్ చేశారు. వీరిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ)లో 48 మంది. సీఎస్ఎప్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీలో ఏడుగురు, సీఎస్ఐటిలో ముగ్గురు. డేటా సైన్స్ లో ముగ్గురు చేరినట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆరతి తెలిపారు. ఈ నెల 23న తేది తర్వాత తక్షణ ప్రవేశాల ద్వారా మరిన్ని అడ్మిషన్లు భర్తీ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో చేరే విద్యార్థులకు ఈ ఏడాది యూనివార్సిటీలో వసతి సౌకర్యం ఉండదని అధికారులు ఎప్ సెట్ కౌన్సిలింగ్ లో తెలిపారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండ లంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామ స్వరా జ్య సంస్థ ఆధ్వర్యంలో, ఐకేపీ ఏపీఎం రాజిరెడ్డి చేతుల మీదుగా 30 మంది మహి ళలకు ఉచిత కుట్టు శిక్షణలో భాగంగా 50% సబ్సిడీతో కుట్టు మిషన్లు




పంపిణీ చేశారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మేనేజర్ వెంకటలక్ష్మి మాట్లాడు తూ, గ్రామ స్వరాజ్య సంస్థ శిక్షణతో మహిళల నైపుణ్యాలు పెంపొందించి, సాధికారత సాధించాలన్నా రు. ఈ సంస్థ ద్వారా బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనర్ శిక్షణలతో పాటు ఉద్యో గావకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అధ్యక్షులు లక్ష్మి గ్రామ సెక్రటరీ శ్రీజ.రాజంపేట మండల్ ట్రైనర్ పద్మ. ఐకేపీ వోఏ లు జిల్లా టెక్నీషియన్ స్వామి. కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు..

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ లో గురువారం శ్రీ కృష్ణ జన్మాష్టమిని ఎంతో ఉత్సాహంగా జరుపుకన్నారు.ఈ కార్యక్రమంలో సాంప్రదాయ మట్కి ఫోడ్ వేడుక నిర్వహించారు.దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పెరుగుతో నిండిన కుండను పగలగొట్టి,యువ కృష్ణుడి ఉల్లాసభరితమైన స్ఫూర్తిని తిరిగి సృష్టించారు.విద్యార్థులు అందమైన కృష్ణ నేపథ్య నృత్య ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు.శ్రీ కృష్ణుడి జీవితంలోని కథలను వర్ణించారు.శ్రీ కృష్ణుడు మరియు రాధను ప్రతిబింబించే ప్రకాశవంతమైన దుస్తులలో దుస్తులు ధరించారు.పండుగ యొక్క దైవిక సారాంశం మరియు ఆనందాన్ని సంగ్రహించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాటశాల ఎజీఏం శివాజీ పాటిల్, ప్రిన్సిపాల్ చందన,ఆర్&డి హెడ్ సంగీత,జెడ్సిఓ కల్పనా,అజీమా మరియు రాకేష్ అకడమిక్ డీన్ అరుణ్,ఏవో రామకృష్ణ,వైస్ ప్రిన్సిపాల్ అక్షిత,తిరుమల తధితరులు పాల్గొన్నారు.విశ్వాసం,ధైర్యం మరియు నీతి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ ఆనందం మరియు సంతృప్తి భావనతో వేడుక ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయమైనదిగా మార్చడంలో మా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఉత్సాహం మరియు భాగస్వామ్యాన్ని మేము అభినందిస్తున్నామని ఎజీఎం శివాజీ తెలియజేశారు.

## నాలుగు కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు..

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలో అక్రమ గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ స్వప్న తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. నిజామాబాద్ నగరంలోని అసద్ బాబా నగర్ కు చెందిన షేక్ అక్రమ్,షేక్ ఇరాన్ కు గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ స్వప్న ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి వారి నుంచి 4 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.దీంతో షేక్ అక్రమ్ ను అదుపులోకి తీసుకోగా షేక్ ఇరాన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.దీంతో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఈ దాడిలో ఎస్ఐ మల్లేష్ సిబ్బంది సునీల్,షబ్బీర్, ధర్ సింగ్, సంజయ్,సుచరిత పాల్గొన్నారు.

## కేరళ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని కేరళ స్కూల్లో గురువారం కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల జిమ్మీ, ఉపాధ్యాయుల బృందం, తదితరులున్నారు.

## అక్బర్‌నగర్‌లో లవణం దంపతుల విగ్రహావిష్కరణ

**- సమాజ సంస్కర్తల ఆదర్శాలను స్మరించుకుంటూ ఘనమైన వేడుక**

**సూర్య బాన్సువాడ**



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామంలోని సంస్కార్ ప్రకృతి ఆశ్రమం ఆవరణలో బుధవారం రోజు ప్రత్యేకమైన చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకుంది. సమాజ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ సంఘ సంస్కర్తలు శ్రీ లవణం & శ్రీమతి హేమలతలవణందంపతులవిగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైనరాష్ట్రప్రభుత్వవ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి లవణం దంపతులవిగ్రహాలనుఆవిష్కరించారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ లవణం ,హేమలత లవణందంపతులు సామాజిక అసమానతలకు, అన్యా యాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడా రన్నారు.జోగిని వ్యవస్థ నిర్మూలనలో వారి పోరాటం దేశానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల గౌరవప్రదమైన జీవనానికి వారు కృషి చేశారన్నారు.వారి త్యాగాలు, విలువలు కొత్త తరాలకు శాశ్వత ప్రేరణగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్ర కాసుల బాలరాజు , మంతెన సత్యనారాయణ లవణం దంపతుల సేవలనుస్మరిం చారు. జోగిని వ్యవస్థ వంటిమానవత్వానికి వ్యతిరేకమైన ఆచారాలను నిర్మూలించడం ఒక చారిత్రక ఘట్టంమని ఆ కీర్తిలవణందంపతులకే చెందు తుందన్నారు.

**లవణం దంపతుల సేవలు - ఒక స్ఫూర్తి..**

లవణం దంపతులు తమ జీవితాన్ని సమాజ సంస్కరణకు అంకితం చేశారు. జోగిని వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామాలల్లోకివెళ్లి అవగాహన కల్పించారు. సమానహక్కులు,స్త్రీ,పురుషసమానత్వం, విద్య, మానవతా విలువల కోసం ప్రజల్లో చైతన్యం నింపారు. వారి కృషి ఫలితంగా వేలాది మహిళలు బానిసత్వంనుండివిముక్తిపొందారు.ఈమహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు,గ్రామస్థులు, విద్యార్థులు, సంస్కార్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, ఆశ్రమ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తకు ఎక్సలెన్స్ అవార్డు

**సూర్య- నవీపేట్**



స్వాతంత్ర దినోత్సవ సంబరాలను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాదులో గల తెలంగాణ కళా పరిషత్ లో గురువారం నిర్వహించారు. ఈ సంబరాలలో మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాకేష్ ను ఘనంగా సన్మానించి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సామాజిక సేవ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న రాకేష్ సమాజ సేవకుడిగా గుర్తింపు పొంది పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ అభాగ్యులు, సామాన్యులకు నేనున్నానంటూ అన్నం పెట్టి అన్నదాతగా నిలవడం. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన తన సమస్యగా భావించి పరిష్కరించడంలో ముందుంటాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశా లలో చదువుతున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం లాంటి వాటిలో ముందుండే రాకేష్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం సంతోషకరమని అన్నారు.

## రాజంపేట పి ఎచ్ సి లో అమ్మ ఒడి కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట పీహెచ్ లో గురు వారము అమ్మ ఒడి కార్యక్రమం రెండొవ కాన్పు చెకప్ నిర్వహిం చినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లా డుతూ గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి నట్లు . గర్భిణులు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వై జర్ మం జూర్, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఏఎన్ఎంలు. యాదమ్మ, చంద్రకళ, చాంద్ బిబి, నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు గర్భిణీలు ఉన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



**సూర్య- బిక్కనూర్**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయా లని, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ చెప్పారు. గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు తిరంగా ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మండల కేంద్రంలో జాతీయ జెండాను చేతబూని పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతం త్రం కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, పైడి రాజశేఖర్ రెడ్డి, సిద్దు, నర్సింలు, రంజిత్, ఏక్ నాథ్, బాల్ లింగం, రవీందర్ రెడ్డి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో స్వతంత్ర పోరాట వీరులు

సూర్య మోపాల్

**వద్దె ఓబన్న.**
నిజాం పాలనలో రైతుల మీద అన్యాయ పూర్వక పన్నులు, జామిందార్ల దౌర్జన్యాలు ఎక్కువ య్యా యి, తన దెగ్గర సుమారు 800నుండి 900 మంది పోరాట యోధులు ఉండి నైజాం ప్రభు త్వంతో పోరాటం చేసేవారు.

**రుక్మ రెడ్డి.**
1862- 63లో నానా సాహెబ్ యొక్క సందర్శనతో ప్రభావితులు అయిన మోతాడ్ల




జామిందారుల ద్వారా నిర్మాణత్మక ఉద్యమాన్ని ప్రేరేపించారు.




**అనాభేరి ప్రభాకర్ రావు,**
కరీంనగర్ లో పుట్టిన నిజామాబాద్ పరిసరాల్లో కూడ రజాకార్ వైతిరేక పోరాటల్లో పాలు పంచు కున్నారు. కమ్యూనిస్ట్ గేరిల్ల దళాల నాయకు డిగా, రజాకార్లలను అడ్డుకోవడం, పేదలకు భూములు పంచడం లక్యంగా పోరాటం చేశారు. 14మార్చ్ 1948లో నిజాం దళాలు, రజాకార్ల దాడిలో వీర మరణం పొందారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్య, నాగిరెడ్డి పేట్,



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని నాగిరెడ్డిపేట్ మండలం బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు మండల ప్రజలకు సూచిం చారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని తెలిపారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభా లకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు.యువకులు చెరువులు వాగుల్లో ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు.ముఖ్యంగా గొర్రెల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు.

## సోషల్ జస్టిస్ మండల చైర్మెన్ గా శ్రీనివాస్

సూర్య మాక్లూర్



హైదరాబాద్ కోఠిలో సాధికార భవన్ లో జరిగిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న జాతీయ చైర్మెన్ కొప్పుల విజయ్ కుమార్ గుంజీలి గ్రామానికి చెందిన చామ ంతుల శ్రీనివాస్ ను మాక్లూర్ మండల చైర్మెన్ గా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.

## విద్యార్థులకు టై బెల్టుల వితరణ

సూర్య, నాగిరెడ్డిపేట్



మండలంలోని గోలి లింగాల గ్రా మ ప్రభుత్వ పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయ కుడు కాలాలి సురేందర్ గౌడ్,టై బెల్టులను వితరణ చేశా రు.ఈ సందర్భంగా సురేందర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోత్సహించేందుకు టై, బెల్టులు అందించినట్లు ఆయన తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవయ్య, చంద్రమోహన్ గ్రామస్తులు తదితరులున్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు

సూర్య బీబీపేట్



మండల కేద్రంలో గురువారం నాడు సంస్కార్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా కృష్ణష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలకు గోపిక మరి యు శ్రీకృష్ణుని వేశాలువెయ్యడం జరిగింది మరియు ఉట్టి కొట్టడం జరిగిం ది.ఈ యెక్క కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా గృహ సంబంధ సిలిండర్లు వాడుతున్న వ్యాపారస్తులను కేసులో నమోదు

- డిఎస్ఓ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి పట్టణంలో గురు వారం రోజున ఉదయం 8:00 గంటలకు జిల్లా పౌర సరపరాల అధికారి కామారెడ్డి మల్లి ఖార్జున బాబు ఆదేశాల ప్రకారం జిల్లా కెంద్రం లో గృహ సంబంద గ్యాస్ సిలి ండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతునరనే సమాచారం మేరకు జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి కామారెడ్డి గారి అధ్వర్యం లో రెండు టీమ్ లు జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, రెస్టాటరెంట్లు బేకరీ మరి యు హెూటల్స్లో తనిఖిలు నిర్వహించి అక్రమంగా గృహ సంబంద గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 53 గృహ సంబంద గ్యాస్ సిలిండర్ లను జప్తు చేయడం జరిగింది మరియు నిర్వహా కుల పై 6-A కేసులు LPG కంట్రోల్ ఆర్డర్, 2000 క్రింద నమెదు చేయ డం జరిగింది. గృహ సంబంద గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరా లకు వాడకూడదని కచ్చితంగా వాణిజ్య సిలిండర్లను మాత్రమే ఉపయోగిం చాలని తెలిపారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ తనిఖి లో జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి స్వామి, DT (CS) లు సురేశ్, కిష్టయ్య , ఖలీద్, ఖాజా శరీఫ్ మరియు తిరుపతి లు పాల్గొన్నారు.

## చెరువులోకి దూసుకెళ్లిన కారు

సూర్య మాక్లూర్



ఆలూరు మండలం కల్లెడ గ్రామ పరిధిలో గురువారం తెల్లవారు జామున ఓ కారు చెరువులోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసు కుంది.మాక్లూర్ మండలం బోర్గం (కే) గ్రామానికి చెందిన రాజారాం శ్రీనివాస్ కల్లెడ గ్రామంలో గల బంధువుల పెళ్లికి వెళ్ళారు.అర్ధరాత్రి సమ యంలో కార్ లో స్వగ్రామానికి తిరిగి వస్తుండగా,కారు బ్రేకులు అకస్మా త్తుగా పనిచేయకపోవడంతో కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లి ంది.అదృష్టవశాత్తు శ్రీనివాస్ ఎలాంటి గాయాలు కాలేవు.కారును క్రేన్ సహాయంతో బయటకు తీశారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన కామారెడ్డి పట్టణ పోలీసులు

సూర్య కామారెడ్డి



కామారెడ్డి పట్టణంలోని ఆర్ .బి నగర్ కాలానికి చెందిన కడమంచి జానకి తన నాలుగు సంవత్సర ముల అమ్మాయి లాస్యను ఇంటి వద్ద ఉంచి తన భర్త నర్సింలు తో పాటు బయటికి వెళ్ళగా పాప ఇంట్లో ఎవరు లేరు అని భయపడి వారికోసం వెతుక్కుంటూ ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయింది. ఈ విషయం గ్రహించిన తల్లిదండ్రులు కడమంచి జానకి,నర్సింలు పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందిం చిన కామారెడ్డి పట్టణ సిఐ నరహరి ఎస్ఐ నరేష్ ,సిబ్బంది అశ్విని , భాను వెంటనే స్పందించి పాప యొక్క ఆచూకీ కనుక్కొని ఒక పాల వ్యాపారి సహాయంతో సమాచారం సేకరించి వెంటనే లాస్య నాలుగు సంవత్సరాల పాపను వారి తల్లిదండ్రులు కడమంచి లక్ష్మి నర్సింలు కు అప్పగించారు. తప్పిపోయిన తమ పాప ఆచూకి తెలుసుకొని వెంటనే అప్పగించిన కామారెడ్డి పోలీసులకు లక్ష్మి నర్సింలు ధన్యవాదాలు తెలిపినారు.

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

సూర్య- నవీపేట్



మండల కేంద్రంలో గల దర్యాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాల లో ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో యూత్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ జన్మదినన్ని పురస్కరించుకొని తెలుగు మీడియం విద్యార్థులకు టై, బెల్టులను గురువారం పంపిణీ చేశామని మాజీ వార్డు సభ్యులు నవీన్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు టై, బెల్టులను అందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సభ్యులు నరేష్, హరీష్, ప్రశాంత్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ అవార్డు పొందిన మాజీ ఉపసర్పంచ్


సూర్య- నవీపేట్



మండలంలో గల జన్నేపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ గౌరు రాజు చేస్తున్న సామాజిక సేవా కార్యక్ర మాలను గుర్తించి. స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమ న్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ కళా పరిషత్ లో గురువారం నిర్వహించిన సంబరాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు గౌరవ రాజు ను ఘనంగా శాలువా తో సన్మానించి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సామాజిక సేవ ఎక్సలెన్స్ అవార్డును అసిస్టెంట్ ఆఫ్ పోలీస్ కమిషనర్ శ్యాంసుందర్, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, డాక్టర్ హిప్నో పద్మ కమలాకర్, న్యాయవాది కడారి రమేష్, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ల చేతుల మీదుగా ప్రధానం చేశారు. అనంతరం రాజు చేసే సామాజిక సేవలను కొనియాడారు.

## బాన్సువాడలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

బాన్సువాడ రూరల్



79వ స్వతంత్ర దినోత్సవం సంద ర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తం గా "హర్ ఘర్ తిరంగా" కార్యక్ర మం ఘనంగా నిర్వహిస్తు న్నారు. దేశప్రజలు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని ప్రదర్శించాలని ప్రధాని పిలుపుని చ్చారు.ఈ పిలుపును పురస్కరించుకొని గురువారం బాన్సువాడ పట్టణంలో బిజెపి బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు ఇంటి ఇంటికీ,షాపులకు జాతీయ జెండాలను పంపిణీ చేసి ప్రజలను ఈ కార్యక్రమంలోభాగస్వాములను చేశారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మోహన్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు గజన మహేష్, సిద్ది బాల్రాజ్, రామకృష్ణ, పట్టణ కార్యదర్శి సాయి, ఓబీసీ జిల్లా ఉపా ధ్యక్షులు చీకటి రాజు, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శంకర్, బిజెపి నాయకులు అశ్విన్, విశాల్, సురేష్, దత్తు, నాగరాజు, బాలు, సుధాకర్, సంతోష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం శాదికానకు భూమి పూజ

సూర్య కమ్మర్ పల్లి



మండలంలోని హాసా కొత్తూర్ గ్రామంలో ఎస్.డి.ఎఫ్ నిధులు రూ.5 లక్షలతో గురువారం కాంగ్రె స్ నాయకులు ముస్లిం శాదికానకు భూమి పూజ చేశారు. నిధులు మంజూరి కి కృషి చేసిన జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి కి ముస్లిం సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ రఫీ, గ్రామ శాఖ అధ్య క్షుడు రేవతి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు గోపిడి లింగారెడ్డి, కుందేటి శ్రీనివాస్, మోహన్ నాయక్, ఏనుగు రాజేశ్వర్, ఏనుగు మనో హర్, ఎడ్ల శ్రీకాంత్, పెద్ది సృజన్, మండపల్లి మహేందర్, మోదిని శ్రీధర్, రాజేందర్, వేముల రవి, ముస్లిం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సూర్య కమ్మర్ పల్లి**

ఈ రోజు చౌట్ పల్లి ZPHS ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ కమర్ పల్లి వారి ఆధ్వర్యంలో మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో,విద్యార్థిని,విద్యార్థులకు మనవ సంబంధల పై టెక్నలజి ప్రభావం అనే మంచి అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ వ్యాసరచన పోటీలకు విద్యార్థులు చాల ఆసక్తిగా పాల్గొనడం జరిగింది.విద్యార్తులు ఇట్టి అంశం పట్ల అత్యుత్సవంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమ్మర్ పల్లి meo ఆంధ్రయ్య పాల్గొని ఈ సందర్భంగా మాట్లడుతు లయక్సి క్లబ్ అఫ్ కమ్మర్ పల్లి



మంచి సబ్జెక్ట్ ఉన్న అంశం పై విద్యార్థుల కువ్యాసరచన పోటీలు నిర్వహించడం చాల అభినందనియం అన్నారు.అలాగే ప్రస్తుతం ఉన్న సమాజంలో మనవ సంబంధల పై టెక్నల జి చాల త్రివ ప్రభావం చుపుతుంది. టెక్నలజీని సరైన విధానంలో మార్గంలో ఉపయోగించ కుంటే మంచి కన్న చెడు దుష్పలితాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.. విద్యార్థులు టెక్నాలజీని నుంచి జ్ఞాన సమూపార్జన కోసం ఉపయోగించుకోని మంచి పలితలను రాబట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమ్మర్ పల్లి అధ్యక్షుడు లుక్కా గంగధర్, కార్యదర్శి రేవతి గంగదర్, కోశాధికారి తేడ్డు రమేష్, కార్యవర్గ సభ్యులు బద్దాం రాజశేఖర్, చింత ప్రదీప్, సుంకరి విజయ్, నోముల నరేందర్ మరియు బషీరాబాద్ ప్రిన్సిపాల్ కనక గంగధర్, ప్రయివేట్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్, మరియు మండల ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయలు పిల్లలు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులో ఒకరి అరెస్ట్

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రానికి చెందిన నర్ర సాయిలు అనే వ్యక్తిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బుధవారం రాత్రి అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ జూలై 24వ తేదిన బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తా వద్ద నల్లజేరు జ్యోతిని ఆమె భర్త అయినటువంటి నర్రసాయిలు తోపాటు మరో ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషించి దాడి చేసినందుకుగాను వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు పరారీలో ఉండడంతో బుధవారం రోజు ఆచూకీ తెలుసుకొని పోలీసులు అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నిందితుడిని రిమాండ్ చేసి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య, బీర్కూర్ ఎస్సై రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఐటిఐ, ఏ టి సి పోస్టర్ ను ఆవిష్కరించిన ఆర్ డి ఓ పార్థసిం హారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఐటిఐ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి .రూపా నాయక్ సిబ్బందితో కలిసి కొత్తగా వచ్చిన ఏటిసి కోర్సు పోస్టర్ ను ఆర్డీవో కార్యాలయం లో ఆర్డీవో పార్థసింహారెడ్డి చేతుల




మీదుగా గురువారం, సాయంత్రం ఆవిష్కరింపచేశారు అనంతరం , స్థానిక తహసీల్దార్ కార్యాలయం లోకి వెళ్లి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా ఏటిసి పోస్టర్ను ఆవిష్కరింప చేశారు అనంతరం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ రూపా నాయక్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఏటీసీ కోర్సుల గురించి వివరించారు ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్య ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ఏడాది 40 సీట్లు మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ ఏడాదికి 40 సీట్లు వర్చువల్ ఎనాలసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఎం రెండేళ్లు 24 సీట్లు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ ఏడాది 20 సీట్లు సి ఎన్సి మిషన్ టెక్నీషియన్ రెండేళ్లు 24 సీట్లుమెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ రెండేళ్లు 24 సీట్ల తదితర కోర్సుల శిక్షణ కాలం ఉంటుందని తెలిపారు ఆయన వెంట ప్రభుత్వ ఐటిఐ ఏ టి వో శేఖర్ తో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘన స్వాగతం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రులు షబ్బీర్ అలీ గురువారం రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా లో 79వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొననున్న రాష్ట్ర ప్రభుత్వ



సలహాదారులు షబ్బీర్ అలీకి గౌరవ వందనంతో స్వాగతం పలికిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్సి షా , జిల్లా SP అఖిల్ మహాజన్ పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బిరెల్లికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు ఏర్పాట్లపై నివేదిక అందజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుకు ప్రభుత్వం తరపున గౌరవ వందన సమర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతోపాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా తెలం గాణ ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ పీఏ గంగాధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సం బరాలు నిర్వహించారు.జన్మదినం ఘనంగా కామారెడ్డిలో కాంగ్రెస్ కార్య కర్తల మధ్య నిర్వహించడం ఈ కార్యక్రమానికి షబ్బీర్ అలీ ,నయీమ్ , ఉన్న రాజేశ్వర్, మద్ది చంద్రకాంత్ రెడ్డి , షబ్బీర్ అలీ తనయుడు ఇలియాస్ ,గోనె శ్రీనివాస్ ,గొడుగుల శ్రీనివాసరెడ్డి , రెడ్డి పేట రాజేందర్, పంతులు శ్రీనివాస్, జమీల్, పంపరి లక్ష్మణ్ కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివ చ్చిన కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన బంధువులు

**- మోపాల్ మండల్ సింగంపల్లిలో దారుణం**

**- పట్టించుకోలేని మోపాల్ పోలీసులు**

**సూర్య మోపాల్**

మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన సంఘటన మోపాల్ మండలంలోని సింగంపల్లి గ్రామములో చోటుచేసుకుంది. మోపాల్ మండలంలోని పోలీసులు పట్టించుకోకపోవడంతో పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేసేందుకు వచ్చినట్లు భాధితురాలు పేర్కొంది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మోపాల్ మండలం సింగం పల్లి



గ్రామానికి చెందిన పల్లికొండ సవిత నిజామాబాద్ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్లో పని చేస్తుంది.అయితే అదే గ్రామానికి చెందిన సవిత బావ పల్లికొండ గంగారాం తన ఇంట్లో పెంచుకుంటున్న గొర్రెలు తరచూ సవిత ఇంట్లోకి వచ్చి మూత్ర విసర్జనం చేయటం, బియ్యం తినేయడం చేస్తున్నాయి.దీంతో పాలు మార్లు సవిత చెప్పింది.అయినప్పటికీ వారు పట్టించుకోక పోవడంతో చివరకు పల్లికొండ సవిత, పల్లికొండ గంగారాం కొట్టంలో ఉన్న గేదను తీసుకవచ్చి గ్రామం లోని హనుమాన్ మందిరం వద్ద ఉన్న చెట్టుకు కట్టేసింది. దీంతో తమ గేదను కట్టేస్తావా అంటూ బావ పల్లికొండ గంగారాం, చంద్రయాన్ పల్లి లక్ష్మి, ఆయన కొడుకు గంగారాం, కోడలు మమత కలిసి సవితపై మంత్రా లు చేస్తుందని ఆరోపిస్తూ చెట్టుకు కట్టేసి కొట్టారు. మతి స్థిమితం కోల్పోయి న భర్త, నలుగురు పిల్లలతో కలిసి జీవితం నెట్టుకొస్తున్న సవిత గత్యంతరం లేక మోపాల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయా లని కోరిన పోలీసులు పట్టించుకోలేదని, చివరకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిసి పిర్యాదు చేసేందుకు గురువారం సీపీ కార్యాలయానికి వచ్చానని ఆమె పేర్కొంది.

## సన్ వే పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలోని సన్ వే పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. చిన్నారులు గోపికలు, కృష్ణుడు వేషాధా రనలో అలరిం చారు. విద్యార్థులు ఉట్టికొట్టి




నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు నాగ పరమేశ్వరరావు, హనుమంతరావు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య కమ్మర్ పల్లి**




మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో బిల్యానాయక్ తండా లో గురువారం చౌటుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చినట్లు వైద్యురాలు సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రోగులను పరీక్షించి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఆశ వర్కర్లచే ఇంటింటికి సర్వే నిర్వ హించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, వైద్య సిబ్బంది దుర్గ,అమృత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులు మీ కాలనీ పరిధిలో CC కెమెరా ఏర్పాట్ల చేసుకోవాలి

**- పట్టణ పోలీసులు**

**సూర్య కామారెడ్డి టౌన్**

రాబోయే వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక గణేష్ మండపాల



నిర్వాహకులు శాంతి యుత పండుగ వాతావరణంలో జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మరియు మీయొక్క కాలనీల పరిసరాలలో CC కెమెరాలను ఏర్పాట్లు చేయాలని స్థాని క ప్రజలనుద్దేశించి మాట్లాడుతు పలు సూచనలు, జాగ్రత్తలు సూచించిన పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ బాల్ రెడ్డి కమలాకర్.స్థానిక ప్రజలు స్నేహపురి కాలనీ వాసులతో పాల్గొనడం జరిగింది.

## గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**సూర్య,నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన బి. లచ్చయ్య ( 20 ) ఏడాది క్రితం ప్రేమించి పెళ్లి చేసుకోగా, భార్యాభర్తల మధ్య తలెత్తిన గొడవల కారణంగా లచ్చయ్య ఈనెల 12న ఆత్మహత్య చేసుకు న్నందుకు గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ బుధవా రం రాత్రి ఆసుపత్రిలో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన లచ్చయ్య బాన్సువాడ కు చెందిన లావణ్య ఇద్దరు ప్రేమించుకుని ఏడాది క్రితం పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. భార్యా భర్తల మధ్యన గొడవలు తలెత్తినట్టు ఆయన తెలిపారు. లావణ్య బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ లో భర్త పైన ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. దీంతో మనస్థాపం చెందిన లచ్చయ్య ఈనెల 12న ఆత్మహత్య చేసుకున్నందుకు గడ్డి మందు తాగినట్టు అపస్మానిక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడినుంచి గాంధీ ఆసుపత్రికి తరలించినట్టు, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిర్వహించినట్టు. కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## కుంటలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో గురువారం టోల్ ప్లాజా వద్ద ఉన్న కుంటలో మృత దేహం కలకలం రేపింది. స్థాని కులు పోలీసులకు సమాచారం అంది ంచగా, ఎస్సై ఆంజనేయులు ఆధ్వ ర్యంలో



ఘటన స్థలానికి వెళ్లి కుంటలో నుండి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో పోవడంతో శవాన్ని పంచానామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# శరవేగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి - కలెక్టర్ ఆదేశాల మేరకు 2బీ.హెచ్.కె సముదాయాలను పరిశీలించిన అధికారులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్ళను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా శరవేగంగా ప్రక్రియ చేపడుతున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు గురువారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సదుపాయాలను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, రోడ్లు – భవనాల శాఖ డీ.ఈ రంజిత్, హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ సముదాయాన్ని సందర్శించారు. అందుబాటులో ఉన్న వసతులు, సదుపాయాలను పరిశీలించి,



స్థానికంగా నెలకొని ఉన్న స్థితిగతులను కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఐ.డీ.ఓ.సీ పక్కన, నాగారం ప్రాంతాలలో గల 900 డబుల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా అర్హులను గుర్తించి ఆమోదం నిమిత్తం జిల్లా ఇంచార్జి మంత్రికి లబ్ధిదారుల జాబితా పంపుతామని అన్నారు. ప్రధానంగా ఇల్లు, నివేశన స్థలం లేని నిరుపేద కుటుంబాలు, సఫాయి కర్మచారీలు, వితం తువులు, ఒంటరి మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సముదాయాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనకు కూడా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు విషయమై ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు అందాయని, సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు

**క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ**

**వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం**

**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి పరిశీలన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. ఖానాపూర్ సమీపంలోని డ్రైనేజీని, నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, తీన్ కమాన్ నుండి ఐ.డీ.ఓ.సి వరకు గల డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా



అవసరమైన చోట మురుగు కాల్వల నిర్మాణాల కోసం ప్రతిపాదనలను పంపాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున తక్షణమే జేసీబీలు పెట్టి, డీ–సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని అన్నారు. నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్, సీ.పీలు సందర్శించి, నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో వర్షాల వల్ల నెలకొని ఉన్న తాజా పరిస్థితులను పరిశీలించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఈ.ఈ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

**-కామారెడ్డి ఎస్పీకి డీజీపీ అభినందన**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేసిన ఎస్పీని రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం మీడియాకు వివరించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల కారణంగా ఈ ఏడాది మొదటి 7 నెలల కాలంలో, 41 రోడ్డు ప్రమాదాలు, 44 మరణాల తగ్గుదల నమోదైందని ఎస్పీ తెలిపారు. ఇది జిల్లాలో రహదారి భద్రతలో శుభసూచకమైన పురోగతి అని పేర్కొన్నారు.జిల్లాలో 2024 జులై 31 నాటికి 170 రోడ్డు ప్రమాదాలు జరగగా 179 మంది మరణించారని, 315 మందికి గాయలయ్యాయన్నారు. ఈ ఏడాది జులై 31 నాటికి 129 ప్రమాదాలు జరగగా 135 మంది మరణించారని, 272 మంది




గాయపడ్డారన్నారు. జిల్లా పోలీసులు రహదారి భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని, ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేని ప్రయాణం, హై స్పీడ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా రహదారి భద్రతా చర్యల వల్ల సాధించిన ఈ విశేష ఫలితాలను రాష్ట్ర డీజీపీ అభినందించారన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఆకస్మిక వాహనాల తనిఖీ ద్వారా ఈ నెలలో ఇప్పటివరకు 19 మంది అనుమా నాస్పద కదలికలున్న వ్యక్తులను పట్టుకోగా వీరు పాత నేరస్తులుగా గుర్తించి వారి వద్దనుండి నాలుగు బైకులు, గంజాయి, ఒక వ్యక్తి వద్ద నుండి కట్టర్ కూడా స్వాధీనం చేసుకున్నా మన్నారు. 631 మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను పట్టుకొని కేసులు చేయగా ఇందులో 9 మందికి 2 రోజుల జైలు శిక్ష రూ. 200 జరిమానా విధించడం జరిగిందన్నారు. వాహన నంబర్ లేకుండా ఉన్న 1740 వాహనాలను గుర్తించడం జరిగిందని, అందులో కొన్ని కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తారని ఆశిస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

# పోక్సో కేసు లో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

**- 70 వేల జరిమానా విధింపు**

**- నిందితుని శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



4.11.2021న 12 సంవత్సరాల పాపను వరుసకు అన్న అయిన నేరస్థుడు కల్లూరి మహేష్ ( 20) సంవత్సరాలు కొల్లూరు గ్రామస్తుడు షాపుకు తీసుకెళ్తానని నమ్మించి మహేష్ వారింటికి తీసుకెళ్లి బాధిత బాలికపై లైంగిక దాడి చేసినాడని విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బయపెట్టినాడు. తర్వాత మరోసారి కూడా ఇంటికి రావాలని బలాత్కారం చేయగా పాప వాళ్ల తల్లిదండ్రులకు ఈ విషయం తెలియజేయడంతో బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.ఈ కేసులో బాధితురాలితో సహా వారి ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి నేరస్తుడైన కల్లూరి మహేష్ ను అరెస్టు చేశారు. అన్ని రకాల సాక్షాదారాలు అన్నింటిని సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి వర ప్రసాద్ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష 70 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ కేసును సరైన పద్దతిలో విచారణ చేసిన అప్పటి ఎస్ హెచ్ వో పి. మహేందర్ రెడ్డి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్ హెచ్ వో యం.అశోక్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ రాజయ్య, ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ జి. సాయిలు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కామారెడ్డి పెద్ద చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోనిగురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామరెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువుని గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామరెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువుని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ప్రస్తుత నీటి మట్టం, ఇన్ఫ్లోస్ మరియు ఔటఫ్లోస్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కురిసిన వర్షాలతో చెరువు నుండి అలుగు పారుతున్నందున కామారెడ్డి పట్టణం నుండి దేవునిపల్లి కి అలుగు పైనుండి ప్రజలు ప్రయాణించకుండా బారికేడ్లను పెట్టమని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. చెరువు పూర్తి స్థాయిలో నిండి ఉన్నందున చేపలు పట్టడానికి వేటకు వెళ్లవద్దని మస్త్య కారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ మల్లేష్, ఈ వెంకటేశ్వర్లు, డిఈ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా గృహ సంబంధ సిలిండర్లు వాడుతున్న వ్యాపారస్తులను కేసులో నమోదు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో గురువారం రోజున ఉదయం 8:00 గంటలకు జిల్లా పౌర సరపరాల అధికారి కామారెడ్డి మల్లి ఖార్జున బాబు ఆదేశాల ప్రకారం జిల్లా కె0ద్రంలో గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతునరనే సమాచారం మేరకు జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి కామారెడ్డి గారి అధ్వర్య0 లో రెండు టీమ్ లు జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, రెస్టాటరెంట్లు బేకరీ మరియు హొటల్స్లో తనిఖిలు నిర్వహించి అక్రమంగా గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 53 గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను జప్తు చేయడం జరగి0ది మరియు నిర్వహాకుల పై 6–%ూ% కేసులు %్రా+% కంట్రోల్ ఆర్డర్, 2000 క్రింద నమెదు చేయడం జరగి0ది. గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని కచ్చితంగా వాణిజ్య సి0లిండర్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును.ఈ తనిఖిలో జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి స్వామి, సురేశ్, కిష్టయ్య , ఖలీద్, ఖాజా శరీఫ్ మరియు తిరుపతి లు పాల్గొన్నారు.